వెలిచాలలో దుర్గాదేవి ఆలయ నిర్మాణానికి వీర్ల శ్రీకారం

వెలిచాలలో దుర్గాదేవి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు

రామడుగు డిసెంబర్ 25: వెలిచాలలో పురాతన సోమేశ్వరస్వామి(శివాలయం) దేవాలయ ప్రాంగణంలో నూతనంగా బుధవారం శ్రీ కనకదుర్గాదేవి ఆలయం నిర్మాణానికి రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వర రావు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ వీర్ల సరోజనాప్రభాకర్, గ్రామ ప్రజలు, పండితులు, భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్‌ను అవమానించడం దుర్మార్గం

కలెక్టరేట్, డిసెంబర్ 25 : భారత రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిస్తుంటే, దానిని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్‌ను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అవమానించడం దుర్మార్గమని రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాటకర్ల మనోజ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సమితి జిల్లా శాఖ కార్యవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డా. బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి అమిత్‌షాను తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. భారతకీర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు అంబేద్కర్ దేశానికి చేసిన సేవలపై మాట్లాడాల్సిన బీజేపీ ప్రభుత్వం, రాజ్యాంగ నిర్మాతను కించపరచడం ఆపార్టీ దళిత సామాజికవర్గం పట్ల అనుసరిస్తున్న వైఖరికి నిదర్శనమని విమర్శించారు. మతతత్వ రాజకీయాలు చేస్తూ, విభజించి పాలించే విధానాన్ని అనుసరిస్తుండడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా తన పద్ధతులు మార్చుకుని వెంటనే బహిరంగ క్షమాపణ చెబుతూ అమిత్‌షాను తొలగించాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఉమ్మడిజిల్లా ప్రతినిధులతో పాటు జిల్లా పదాధికారులు కడారి రాజయ్య, వైద్య రాజశేఖర్, సుదగోని మల్లేశం, అర్ష సత్యంరావు, తమ్మడవేని మొగిలయ్య, చల్లగొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బేషరతుగా క్షమాపణ చెప్పాలి

మానకొండూర్, డిసెంబర్ 25: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మానకొండూర్ అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా నాయకులు మండల కేంద్రంలో ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానిక అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఇస్కుల్ల అంజయ్య, సభ్యులు ఆరెపల్లి సుమన్, రామగిరి రాజు, గాజర్ల వెంకటేశ్, చందు, శేఖర్, కె. అర్జున్, వికాస్, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల్లోనూ రోజూ నీటి సరఫరా

- నగర మేయర్ సునీల్‌రావు
- బాలాజీనగర్‌లో రూ.35 లక్షలతో పైపులైన్ నిర్మాణ పనులకు భూమిపూజ

21వ డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, డిసెంబర్ 25: నగరంలో విలీనమైన గ్రామాల్లో కూడా రోజూ మంచినీటి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, త్వరలోనే ఈ ప్రాంతాల్లో కూడా తాగునీటి ఇబ్బందులు తొలుగుతాయని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. బుధవారం 21వ డివిజన్ సీతారాంపూర్‌లోని బాలాజీనగర్‌లో రూ.35 లక్షల నిధులతో చేపడుతున్న పైపులైన్ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, పైపులైన్ పనులు పూర్తయితే సీతారాంపూర్ ప్రాంతంలో కాలనీల్లో తాగునీటి సమస్య తీరుతుందని తెలిపారు. అమృత్ పథకంలో భాగంగా రూ.147 కోట్లతో విలీన గ్రామాల్లో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా పైపులైన్ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేసి నగరంలోని అన్ని ప్రాంతాలకు ప్రతి రోజూ నీరు అందిస్తామన్నారు. ప్రతి కాలనీలో లైటింగ్ ఏర్పాటు చేసి ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఆర్ అండ్ శాఖ వైఫల్యంతోనే నగరంలో వీపార్కు వద్ద, ఆర్టీసీ వర్క్‌షాపు వద్ద, రాంనగర్ చౌరస్తాలో, టాటా హాస్పిటల్ చౌరస్తాలో, మంచిర్యాల చౌరస్తాల వద్ద వరద నీరు వచ్చి చేరుతున్నదని, ఈ సమస్యను ఆ శాఖ త్వరగా తీర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే వర్షాకాలం వరకు ఆర్ అండ్ బీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, ఆయా చోట్ల కల్వర్టులను విస్తరించాలని డిమాండ్ చేశారు. కల్వర్టులను విస్తరిస్తే ఎంత వర్షం పడ్డా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో చాలా అభివృద్ధి పనులు చేసినప్పటికీ వర్షాకాలంలో ఆర్ అండ్ బీ శాఖ వైఫల్యంతో వరదలు వచ్చి రోడ్లపై నీరు చేరుతున్నదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జంగిలి సాగర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి జూడో పోటీలకు స్పందన

మాట్లాడుతున్న కడారి అనంతరెడ్డి

కొత్తపల్లి, డిసెంబర్ 25: జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో మానేరు విద్యాసంస్థల సౌజన్యంతో బుధవారం మంకమ్మతోటలోని సాయి మానేరు పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి జూడో సబ్ జూనియర్స్, కెడెట్స్ బాలబాలికల ఎంపిక పోటీలకు విశేష స్పందన వచ్చింది. జిల్లా నలుమూలల నుంచి సుమారు 120 మంది క్రీడాకారులు హాజరయ్యారు. అంతకుముందు ఈ పోటీలను మానేరు విద్యాసంస్థల అధినేత, తెలంగాణ రాష్ట్ర జూడో సంఘం ఉపాధ్యక్షుడు కడారి అనంతరెడ్డి, తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో జూడో పోటీలకు మానేరు విద్యాసంస్థలు నిలయంగా మారాయన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులను ఈ నెల 29, 30 తేదీల్లో కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జరిగే 9వ రాష్ట్రస్థాయి జూడో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. అలాగే, సీఎం కప్ రాష్ట్రస్థాయి జూడో పోటీలకు జిల్లా ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమన్నారు. ఈ పోటీల నిర్వహణలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు తుమ్మల రమేశ్‌రెడ్డి, జిల్లా యోగా సంఘం ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి సిలివేరి మహేందర్, యోగా సంఘం బాధ్యులు ఎల్వీ రమణ, గోలి సుధాకర్, శ్రీధర్, ప్రాంతీయ క్రీడా పాఠశాల కోచ్ బి. సాయిరాం యాదవ్‌తో పాటు క్రీడాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి జూడో పోటీలు

ఈనెల 26 నుంచి 29 వరకు కరీంనగర్‌లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలలో రాష్ట్రస్థాయి సీఎం కప్ జూడో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి వీ శ్రీనివాస్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 26న సాయంత్రం 33 జిల్లాలకు చెందిన క్రీడాకారులు రిపోర్ట్ చేయనున్నట్లు తెలిపారు. 27న ఉదయం పోటీలు ప్రారంభమై 29న ముగుస్తాయన్నారు.

కేకులు కోసి.. అన్నదానం చేసి

- ఘనంగా డిప్యూటీ మేయర్ దంపతుల జన్మదిన వేడుకలు

డిప్యూటీ మేయర్ దంపతులను సన్మానిస్తున్న నాయకులు

కార్పొరేషన్/కొత్తపలి, డిసెంబర్ 25: నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణీ, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ జన్మదినోత్సవాన్ని బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 29వ డివిజన్‌లోని పాత బజార్ శివాలయంలో డిప్యూటీ మేయర్ దంపతులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు వారికి ఆశీర్వచనం అందించారు. డివిజన్ ప్రెసిడెంట్ జెల్లోజి శ్రీనివాస్ పటేల్, మేచినేని పవన్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 55కిలోల కేకును చల్ల స్వరూపారాణీహరిశంకర్ కట్ చేసి, స్వీట్లు పంచారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, కర్ర సూర్యశేఖర్, జావేద్, సందీప్, ముక్క శశిధర్, సాయికిరణ్ ఠాకూర్, పొన్నాల శంకర్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ యువజన సమితి ఆధ్వర్యంలో హౌసింగ్‌బోర్డ్‌కాలనీలోని వీరబ్రహ్మేంద్రస్వామి అనాథ వృద్ధుల ఆశ్రమంలో జన్మదిన వేడుకలను నిర్వహించగా, స్వరూపారాణీహరిశంకర్ దంపతులు హాజరై కేక్ కట్ చేసి, అన్నదానం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ యువజన సమితి జిల్లా అధ్యక్షుడు సత్తినేని శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు జక్కని సాయిరాం, ప్రశాంత్, బొల్లం లింగమూర్తి, ముప్పిడి సునీల్, శ్రావణ్ పటేల్, అజయ్ కుమార్, అనాథాశ్రమం నిర్వాహకుడు వీరమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిని పరిశీలించిన ఎమ్మెల్యే

చొప్పదండి వద్ద దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

చొప్పదండి, డిసెంబర్ 25: గుంతల మయంగా మారిన కరీంనగర్–రాయపట్నం రహదారిపై ప్రయాణానికి వాహనదారులు ఇబ్బంది పడుతుండగా, స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం ఆ మార్గంలో కొలిమికుంట నుంచి చొప్పదండి వరకు దెబ్బతిన్న రహదారిని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో రహదారికి మరమ్మతులు చేసి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని సూచించారు. ఇక్కడ కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు నిజానపురం చందు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్, నాయకులు పాల్గొన్నారు.

ఉత్తమ వైద్యుడికి సన్మానం

డాక్టర్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్‌ను సన్మానిస్తున్న నాయకులు

విద్యానగర్, డిసెంబర్ 25 : ఉత్తమ వైద్యుడిగా ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు అందుకున్న ప్రముఖ డాక్టర్ ప్రదీప్ కుమార్‌ను కరీంనగర్ చెందిన పలు డివిజన్ల నాయకులు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, అతి తక్కువ చార్జ్ చేస్తూ అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు లాప్రోస్కోప్ సర్జన్ చిట్టుమల్ల ప్రదీప్ కుమార్ ప్రైడ్ ఆఫ్ ద నేషన్ అవార్డు రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు అతీఫ్ (అతిన), మహ్మద్ షర్ఫొద్దీన్, సయ్యద్ బర్కత్ అలీ, చిట్టుమల్ల ప్రశాంత్ కుమార్, శ్రీ సాయి లైఫ్ లైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, నాయకులు ఖలీద్, సయ్యద్ సమీర్ ఉద్దీన్, ఉమేజార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణచౌక్, డిసెంబర్ 26: కరీంనగర్ జిల్లా వ్యాన్ ఓనర్స్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి మల్లయ్య యాదవ్ కోరారు. నగరంలోని ప్రెస్ భవన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ పట్టణ లారీ యజమానులు కిరాయిలు రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. వ్యాన్లను కిరాయి నడుపుకొంటూ వందల మంది జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. పట్టణ లారీ యజమానులు వ్యాన్ యజమానులకు లోడింగ్ ఇవ్వద్దని డీలర్లను బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ పాల్గొన్నారు.

జేఎన్ఎంహెచ్ఎస్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో గురువులతో జేఎన్ఎంహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు

విద్యానగర్, డిసెంబర్ 25: జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్, కరీంనగర్ 1990–91 బ్యాచ్ విద్యార్థులు కరీంనగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 33 ఏళ్ల క్రితం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి ఒకే వేదికపై కలిసి, నాటి జ్ఞాపకాలను నెమరువేసుకొని రోజంతా సంతోషంగా గడిపారు. చదువు నేర్పిన గురువులు సింగంరాజు, భూపతిరాజు, లచ్చయ్య, సరోజ, సత్యం, సత్యనారాయణ, ఆనందరావు, లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, చిరంజీవి, ఫయాజ్ అలీ, మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లా క్రీడాకారిణుల ప్రతిభ

మూడో స్థానంలో నిలిచిన జిల్లా బాలికల జట్టు క్రీడాకారిణులు

కొత్తపల్లి, డిసెంబర్ 25 : హైదరాబాద్‌లోని హకీంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జిల్లాకు చెందిన బాలికల జట్టు క్రీడాకారిణులు అద్భుత ప్రతిభ చూపి మూడోస్థానం సాధించినట్లు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశం, సెక్రటరీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. పోటీల ప్రారంభం నుంచి జిల్లా క్రీడాకారిణులు ప్రతిభ చాటి పలు మ్యాచ్‌లను గెలుపొంది, రాష్ట్రస్థాయిలో మూడో స్థానంలో నిలిచినట్లు తెలిపారు. క్రీడాకారిణులను కరీంనగర్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ చెన్నాడి అమిత్‌కుమార్, సెక్రటరీ మల్లేశ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్‌రావు అభినందించారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL DISTRICT JUDGE AND SESSIONS JUDGE AT : KARIMNAGAR
AS.No. 61 OF 2022

Between:
Gunda Kanakaiah ...Appellate
AND
Gunda Chadraiah & others ...Respondents
To
The Defendant No. 2 & 3.
D2. Gunda Shyamala, W/o. Late Gunda Chandraiah.
D3. Gunda Anjaneyulu, S/o. Late Gunda Chandraiah. Both are R/o. H.No. 4-48/c, Chinna Mulakanoor Village, Chigurumamidi Mdl., Karimnagar District-505 481.

NOTICE

Please take Notice that the above named Appellant has filed the AS. 61/2022 for Allow this Appeal and set aside the judgment and decree dated 17-03-2021 passed in O.S.No. 186 of 2020 on the file of Hon'ble Principal Junior Civil Judge, Karimnagar District at Husnabad against you and the same is coming for your appearance on 20-01-2025. You are hereby directed to appear before this Hon'ble Court either in person or through Advocate on **20-01-2025 at 10.30 A.M.,** failing which matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)
SRI K.RAVIKANTH,
SRI BEERAIAH, Advocates
O/o. Flat No. 203, 2nd Floor, Sai Plaza, Union Bank of India Building, Mettuguda, Secunderabad-500 017, **Cell: 8125125199.**

నమస్తే తెలంగాణ CLASSIFIED

పాస్‌పోర్ట్ పోయినది

★భూక్య మహేష్, S/o. భూక్య రామోజీ, గ్రా॥ దేవునిగుట్ట తండా, మం॥ ఎల్లారెడ్డిపేట్, రాజన్న సిరిసిల్ల జిల్లా, నా పాస్‌పోర్టు నెం. K2584459 దేవునిగుట్ట తండా నుండి గొల్లపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర॥ 96181 29910.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

క్రీస్తు బోధనలు.. గొప్ప ఆధ్యాత్మిక ప్రవచనాలు

రంగాపూర్ కల్వరీ టెంపుల్‌లో మాట్లాడుతున్న పాస్టర్ నెల్సన్

హుజూరాబాద్ రూరల్, డిసెంబర్ 25: క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి గొప్ప ఆధ్యాత్మిక ప్రవచనాలని పాస్టర్ నెల్సన్ పేర్కొన్నారు. హుజూరాబాద్ మండలం రంగాపూర్ కల్వరీ టెంపుల్‌లో బుధవారం పాస్టర్ నెల్సన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా పాస్టర్ నెల్సన్ మాట్లాడుతూ, ప్రేమ, శాంతిని బోధించిన క్రీస్తు మనకు ఆదర్శం కావాలన్నారు. అందరూ సత్ప్రవర్తనతో మేదిలి దేశ శాంతి కోసం పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

విద్యానగర్, డిసెంబర్ 25: భారత జాతి గర్వించదగిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. మాజీ ప్రధాని, భారతరత్న వాజ్ పాయ్ శతజయంతి, సుపరిపాలన దినోత్సవ వేడుకలను బుధవారం బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో వాజ్‌పేయి చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమల ఆంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకుడు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ సాయిని మల్లేశం, ఎర్రబెల్లి సంపత్ రావు, కార్పొరేటర్ బండ సుమారమణారెడ్డి, కొలగని శ్రీనివాస్, వైద్య రామానుజం, జాన పట్ల స్వామి, ఎడమ సత్యనారాయణ రెడ్డి, శ్రవణ్, రాగి సత్యనారాయణ, సోమిడి వేణు, శివ, శ్రీనివాస్, తణుకు సాయి, నవీన్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

'మర్రిచెట్టు కింద మనోళ్లు'లో మొలంగూర్ వాసి

చిత్ర యూనిట్‌తో పూదరి ప్రసాద్, తదితరులు

శంకరపట్నం, డిసెంబర్ 25: మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన పూదరి ప్రసాద్‌కు సినిమాలో చాన్స్ లభించడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. నరసింహా చిత్రాలయ బ్యానర్‌పై ముద్దం నరేశ్ వర్మ దర్శకత్వంలో నిర్మిస్తున్న 'మర్రిచెట్టు కింద మనోళ్లు' సినిమాలో హాస్య నటుడు ప్రసాద్‌తో పాటు కరీంనగర్ జిల్లా యూట్యూబ్ రైటర్ అనిల్ చొప్పరికి కూడా అవకాశం లభించింది. ఈ చిత్రంలో ప్రమోవ్ దేవా, రన్‌ధీర్, కీర్తన స్వర్గం, ముస్కాన్ రాజేందర్ నటీ నటులుగా నటిస్తున్నట్లు ప్రసాద్ తెలిపారు. ప్రసాద్ ఎంపికపై మండలానికి చెందిన పలువురు నాయకులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

సర్వే పక్కాగా నిర్వహించాలి

శంకరపట్నం, డిసెంబర్ 25: ఇందిరమ్మ ఇళ్ల సర్వే పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ బత్తుల భాస్కర్ సర్వే సిబ్బందిని ఆదేశించారు. బుధవారం కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. సర్వే సందర్భంగా ఇంటి యజమానుల వివరాలను సమగ్రంగా నమోదు చేయాలన్నారు. ప్రజా పాలన సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం మొత్తం 1,203 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పటి వరకు 280 ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు వెల్లడించారు. మరో 923 ఇళ్లల్లో సర్వే నిర్వహించాల్సి ఉందని తెలిపారు. ఇక్కడ గిర్దావర్ బాలకిషన్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి గాయాలు

వీణవంక, డిసెంబర్ 25: బొంతుపల్లిలో ఆటోను టాటాఏస్ ఢీకొట్టిన ప్రమాదంలో ఓ మహిళ తీవ్రంగా గాయపడగా, నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండలంలోని గంగారం గ్రామానికి చెందిన గసికంటి స్వరూప, పుల్లూరి కిరణ్, పుల్లూరి వీరమ్మ, అన్నారానికి చెందిన రామగిరి రవి, కరీంనగర్‌కు చెందిన రేణుకుంట అన్నపూర్ణ బుధవారం సమీప బంధువుల శుభకార్యానికి ఆటోలో మల్లన్నపల్లికి వెళ్లారు. తిరిగి వస్తుండగా బొంతుపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న టాటా ఏస్ ఢీకొనడంతో గసికంటి స్వరూపకు తీవ్ర గాయాలయ్యాయి. మరో నలుగురు స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి బయట పడ్డారు. తీవ్రంగా గాయపడిన స్వరూపను కరీంనగర్‌కు తరలించి, చికిత్స అందిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నట్లు సమాచారం.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సీఎస్ఐ వెస్లీ కెథెడ్రల్ చర్చిలో సందేశం ఇస్తున్న పాల్

ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు

కమాన్‌చౌరస్తా/శంకరపట్నం/సైదాపూర్/ వీణవంక/ చిగురుమామిడి/మానకొండూర్ రూరల్/గంగాధర, , డిసెంబర్ 25 : జిల్లావ్యాప్తంగా బుధవారం క్రిస్మస్ వేడుకలను చర్చిలు, క్రైస్తవుల గృహాల్లో ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు కేకులు కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. హ్యాపీ క్రిస్మస్, మెర్రీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. నగరంలోని క్రిస్టియన్ కాలనీ సీఎస్ఐ సెంటినరీ వెస్లీ చర్చిలో ఫాస్టరేట్ చైర్మన్ ఎస్ జాన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి సందేశమిచ్చారు. విజయ రఘునందన్ రోడ్డు సెయింట్ మార్క్ చర్చిలో సాలీ ప్రభుదాస్ మెమోరియల్, పోలీస్ కమిషనర్ నివాసానికి ఎదురుగా సీఎస్ఐఐ వెస్లీ కెథెడ్రల్ చర్చిలో ఫాస్టరేట్ చైర్మన్ పాల్ కొమ్మాలు, జ్యోతినగర్‌లోని లూర్డూ మాతా చర్చిలో ఫాదర్ ఆర్ థామస్, జగిత్యాల రోడ్ బేతేలు చర్చిలో, రేకుర్తిలోని కృప చర్చిలో పాస్టర్ ఎలీషా సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు మానవాళికి తన బోధనల ద్వారా సమాజ హితానికి పాటు పడ్డారన్నారు. ఆయన చూపిన బాటలో నడిచి జీవితాన్ని సార్థకం చేసుకోవాలని, క్రీస్తు పాపాలను క్షమించి సన్మార్గంలో నడిపిస్తాడని ఉద్బోధించారు. ఆయా చోట్ల ప్రత్యేక గీతాలు, ప్రార్థనలు అలరించాయి. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని, క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే సైదాపూర్, శంకరపట్నం, వీణవంక, చిగురుమామిడి, మానకొండూర్, గంగాధర మండలాల్లోని చర్చిల్లో యేసుక్రీస్తు శాంతి సందేశాలు, సువార్తలను వినిపించారు. పలు గ్రామాల్లో దుస్తుల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సైదాపూర్, డిసెంబర్ 25: మండలంలోని ఆకునూర్ గ్రామానికి చెందిన కొల్ల జోగవ్వ ఇటీవల మృతిచెందగా, బుధవారం ఆమె కుమారులు మాజీ సర్పంచ్ కొల్ల లక్ష్మీశంకర్‌రెడ్డి, కొల్ల రాజిరెడ్డిని బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యాల బద్దిపడిగ ర